క్లుప్తంగా

తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి



చెత్తను పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్: తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ట్రాక్టర్‌కు అప్పగించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కోరారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని పలు కాలనీలతో పాటు మెయిన్‌రోడ్‌లలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వార్డుల వారీగా మెప్మాలకు, మున్సిపల్ సూపర్‌వైజర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ ఓదెలు

ఓదెల: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని ఉప్పరపల్లె సర్పంచ్ పల్లె ఓదెలు కోరారు. మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహాన్ని మంగళవారం సర్పంచ్ ఆవిష్కరించారు. ఉపసర్పంచు ఎనుగుల సదయ్య, వార్డు సభ్యులు, అంబేడ్కర్ సంఘం నాయకులు పల్లె సురేశ్, రాకేశ్, ప్రేంకుమార్, అనిల్, రాజేశ్ పాల్గొన్నారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు

కమాన్‌పూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న బకాయిలు, డీఏ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని కిరణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, మండలాధ్యక్షులు మల్లేశ్వరరావు, రమేశ్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీశ్ పాల్గొన్నారు.

విద్యార్థుల శాంతి ర్యాలీ



పాలకుర్తి: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం బసంత్‌నగర్‌లో స్థానిక ఆలీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శాంతి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు గాంధీజీ చిత్రపటాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని సుభాష్‌నగర్, రాంనగర్, కృష్ణానగర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. కూడలిలో మానవహారంగా ఏర్పడి మౌనం పాటించారు. గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. కరస్పాండెంట్ జాఫర్‌బేగ్, హెచ్‌ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు స్వామి, రమేశ్, అనిత, కిరణ్, శ్రీదేవి పాల్గొన్నారు.

బ్యాంక్‌ను తరలించొద్దు



వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకును మరో చోటికి తరలించొద్దని స్థానిక వ్యాపారులు మంగళవారం బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కొన్నేళ్ల నుంచి బ్యాంకును స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించడంపై స్థానిక చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుపై ఆధాపడి చిరు వ్యాపారులు చేసుకుంటున్న తమకు బ్యాంకును తరలిస్తే జీవనోపాధి పోతుందని వాపోయారు. బ్యాంకు తరలించొద్దంటూ వినతిపత్రం అందజేశారు. నాయకులు మోహన్, జంగపెల్లి అజయ్, చంద్రమౌళి, వ్యాపారులు తోట శ్రీనివాస్, ఈర్ల భూమయ్య, జ్యోతి, స్రవంతి, సంపత్ ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

పెద్దపల్లిరూరల్: వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి యుండాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. పెద్దపల్లిలో మంగళవారం లారీ, ట్రాక్టర్, వ్యాన్ యజమానులు, డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

దేశం గర్వించదగిన మేధావి అంబేడ్కర్

- ఎమ్మెల్యే విజయరమణారావు



కాల్వశ్రీరాంపూర్: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: బీఆర్ అంబేడ్కర్ దేశం గర్వించదగిన మేధావి అని ఎమ్మెల్యే విజరమణారావు అన్నారు. మండలంలోని మల్యాలలో అంబేడ్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఎస్టీ, ఎస్సీ కమిషన్ రాష్ట్ర సభ్యుడు కె.లక్ష్మీనారాయణ, ఆర్.ప్రవీణ్, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచ్ లంక రాజేశ్వరి, ఎంపీటీసీ గడ్డం రాంచంద్రం, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఆల్‌ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం, జాతీయ ఉపాధ్యక్షుడు మామిడి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల రాజేందర్, మాస్టిన్ సంఘం జిల్లా అధ్యక్షుడు దంతెనపెల్లి ధర్మయ్య, మండల అధ్యక్షుడు జూపాక ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

కాల్వశ్రీరాంపూర్: సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చూస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మడంలంలోని అంకంపల్లి, మల్యాల గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు మడిపెల్లి గ్రామంలో కాశీ మహాలింగేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అంకంపల్లిలో రూ.20లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న నిర్మించనున్న పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. అంకంపల్లిలో సీసీరోడ్లు, మల్యాలలో సీసీరోడ్లు, మహిళా భవన నిర్మాణ పనులను ప్రాంభించారు. ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచులు చిరంజీవి, రాణి, రాజేశ్వరి, ఎంపీటీసీలు పెండ్లి సంపత్, గడ్డం రాంచంద్రం, రావి సదానందం, తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, పీఆర్ ఏఈ జగదీశ్, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీటిని సద్వినియోగం చేసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: శ్రీరాంసాగర్ కాలువ నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయరమణారావు రైతులను కోరారు. మంగళవారం మడిపెల్లి గ్రామంలో శ్రీరాంసాగర్ కాలువలను, హుస్సేన్‌మియా వాగులో నీటి ప్రవాహాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచు రాణి, ఎంపీటీసీ సంపత్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

పెద్దపల్లిరూరల్: నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో మంగళవారం పంచాయతీ భవనాన్ని సర్పంచ్ ఎనగందుల శంకరయ్యతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరోజన, నాయకులు రాంరెడ్డి, వెంకటేశ్, శంకర్, కొమురయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

ఓదెల: కాంగ్రెస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని రూపునారాయణపేటలో రూ.30లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైయినేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్ అంకం రమేశ్, పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

భీమన్న చెరువు ఆయకట్టు జాయింట్ సర్వే



చెరువు ఆయకట్టును పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు, సర్వే బృందం

ధర్మారం: మండలంలోని కానంపెల్లి గ్రామ శివారులోని భూమన్న చెరువు ఆయకట్టు పంచాయతీ ఎట్టకేలకు పరిష్కారం కానుంది. గ్రామ శివారులోని భీమన్న చెరువు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే నిర్మాణ పనులు చేపట్టడానికి హద్దులు గుర్తించేందుకు అటవీశాఖ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. హద్దులు గుర్తించిన తర్వాత ఇరిగేషన్ అధికారులు అటవీశాఖ అధికారులకు ఎన్‌ఎంసీ కోసం లేఖ సమర్పించారు. సర్వేలో పాల్గొన్న అటవీ అధికారులు ఎన్‌ఎంసీ ఇవ్వటానికి అభ్యంతరం చెప్పారు. అటవీశాఖ అధికారులు ఆయకట్టు విషయమై అనుమతి లేఖ ఇవ్వకపోవటంతో ప్రభుత్వం నిర్మాణ పనుల కోసం టెండర్ నిర్వహించి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించినా.. నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపట్టలేదు. దీంతో గ్రామానికి చెందిన కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రైతులు ప్రభుత్వవిప్ లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. స్పందించిన లక్ష్మణ్‌కుమార్ అధికారులతో మాట్లాడి సర్వే చేసి స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించా రు. దీంతో మంగళవారం అటవీశాఖ రేంజ్ అధికారి నాగయ్య, డిప్యూటీ రేంజ్ అధికారి దేవదాసు, ఇరిగేషన్ డీఈ రమేశ్, ఏఈ శ్రీనివాస్ హద్దులను గుర్తించారు.

ఆర్జీ–3లో సర్వే జీఎం పర్యటన



ఓసీపీ–2లో పర్యటిస్తున్న సర్వే జీఎం

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో మంగళవారం కార్పొరేట్ సర్వే జీఎం పి.శశికాంత్ రవి పర్యటించారు. ఓసీపీ–2 గనిని సందర్శించి వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను పరిశీలించారు. ఏరియా సర్వే అధికారి ఎండీ.జైనుల్లాబుద్దీన్, కార్పొరేట్ సర్వే డీజీఎం పి.వెంకటేశ్వర్లు, సర్వే అధికారి బీఎల్ రాజు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన ఆర్‌ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికులు



విధులు బహిష్కరించిన కాంట్రాక్ట్ కార్మికులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఫర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ కర్మాకారంలో లోడింగ్, బ్యాగింగ్, స్టిచ్చింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించారు. కర్మాగారంలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులపై సూపర్‌వైజర్లు, అధికారులు పని ఒత్తిడి పెంచుతూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పనిచేసే సమయంలో సూపర్‌వైజర్లు కార్మికులకు వారికి కేటాయించిన పనులు కాకుండా ఇతర పనులు కేటాయించడంతో కార్మికులు వ్యతిరేకించారు. దీంతో ఆదివారం రాత్రి ఒక కార్మికుడు మహేందర్‌ను సూపర్‌వైజర్ ప్లాంట్ నుంచి బయటికి పంపాడు. కార్మికుడు ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. కార్మికునికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గెస్ట్ హౌస్ ముట్టడించారు. అధికారులు స్పందించి కాంట్రాక్టు కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ధర్మారం: మండలంలోని బొమ్మారెడ్డిపల్లిలో సంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో మంగళవారం పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ మాదకద్రవ్యాలపై ఆటపాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కళాకారులు గుడ్ల స్నేహలత, దయ నర్సింగ్, బుర్ర శంకర్‌గౌడ్, సాలకొండ రవీందర్, స్పందన, స్వప్న, శ్వేత, స్పందన పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సత్యాగ్రహ దీక్ష

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలోని 50 డివిజన్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని కల్యాణ్‌నగర్ చౌరస్తాలో జన అధికార సమితి అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటేశ్వర్లు మంగళవారం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. డివిజన్లలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సత్యాగ్రహ దీక్ష చేశారు. పలు సంస్థల ప్రతినిధులు శీలం శ్రీనివాస్, నీరటి శంకర్, లింగాల శంకర్, కాంపెల్లి రఘు, న్యాయవాదులు పులిపాక ప్రవీణ్ కుమార్, సతీశ్‌రెడ్డి, దాదా సలాం, నారాయణ, కనకయ్య, ఈశ్వర్, సత్తయ్య, వెంకన్న, లచ్చయ్య, సంపత్‌కుమార్, కిషోర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కుష్టు నియంత్రణపై అవగాహన

సుల్తానాబాద్: మున్సిపల్ కార్యాలయం ఎదుట వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో పల్లె దవాఖాన డాక్టర్ శ్రీజ ప్రతిజ్ఞ చేయించారు. కుష్టు నియంత్రణపై అవగాహన కల్పించారు.

ఎలిగేడు: జాతీయ కుష్టువ్యాధి నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయించారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్యాధికారి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో కుష్టు నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు.

రామగిరి: కల్వచర్ల, రత్నాపూర్ గ్రామపంచాయతీల ఆవరణలో కుష్టు నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మహిళలు ఆర్థికంగా నిలబడాలి



కుట్టుశిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్న సర్పంచ్

సుల్తానాబాద్‌రూరల్: మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా నిలబడాలని సర్పంచ్ రమేశ్‌గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో నివేద వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జి మమత మాట్లాడుతూ శిక్షణ నేర్పించిన అనంతరం 30శాతం సబ్సిడీపై కుట్టు మిషన్లను అవసరం ఉన్న వారికి అందిస్తామని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లిరూరల్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ యూనియన్ నాయకులు వనజారాణి, జ్యోతి కోరారు. ఫిబ్రవరి 16న నిర్వహించనున్న అఖిలభారత సమ్మెలో పాల్గొనేందుకు వీలుగా మంగళవారం జిల్లా సంక్షేమశాఖ అధికారి రవుఫ్‌ఖాన్‌కు నోటీసు

అఖిల భారత సమ్మెలో అంగన్‌వాడీలు పాల్గొనాలి

మంథని: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న తలపెట్టిన అఖిల భారత సమ్మెను అంగన్‌వాడీ ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం వారు సీడీపీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వనజారాణి, జ్యోతి, కృష్ణకుమారి, బూడిద గణేశ్, సుగుణ, శోభ పాల్గొన్నారు. అందించారు.

తపాలాబీమా సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లిరూరల్: తపాలాశాఖ అందిస్తున్న బీమా పథకాలను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ప్రభాకర్ కోరారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో మంగళవారం రూ.10లక్షల బీమా చెక్కును అందజేశారు. సర్పంచ్ శ్రీనివాస్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సునీల్, ఇన్‌స్పెక్టర్ నరేశ్, మేనేజర్ శ్రీనివాస్, కుమారస్వామి, పృథ్వీ ఉన్నారు.

సమరయోధుల స్మరణ దినోత్సవం

మంథని: ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల స్మరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని అధికారులు మౌనం పాటించి నివాళి అర్పించారు. ఆర్డీవో హనుమనాయక్, డీఏవో తూమ రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ మానస పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

రామగుండం: రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11గంటలకు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళి అర్పించారు. తహసీల్దార్ కుమారస్వామితో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

భయభ్రాంతులకు గురిచేస్తే చట్టపరంగా వెళ్తాం

ముత్తారం: బీఆర్‌ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులను, నామినేటెడ్ వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తే చట్టపరంగా వెళ్తామని ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తమ పూర్తి మద్దతు పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డికేనని డైరెక్టర్లు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ ఎంపీపీ చంద్రమౌళి, డైరెక్టర్లు వీరేందర్, మల్లన్న, నిర్మల పాపయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని తొగర్రాయి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు వార్డు సభ్యులు గడ్డం అనిల్, లక్ష్మీనారాయణ మంగళవారం సన్మానం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జ్యోతినగర్: 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతు మూలంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ అధికారులు మంగళవారం తెలిపారు. ఎన్టీపీసీ కృష్ణానగర్, మేరకాలనీ, ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్, శాలపల్లెరోడ్ ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు, అన్నపూర్ణకాలనీ, న్యూపోరట్‌పల్లి, మేడిపల్లి గ్రామం, భీమునిపట్నం, మేడిపల్లి సెంటర్, ఆటోనగర్ మార్కెట్ ఏరియా సుభాష్‌నగర్, మోమిన్‌నగర్ ప్రాంతాల్లో 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు, భరత్‌నగర్, న్యూపీకే రామయ్యకాలనీ, ఇందరమ్మకాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని వారు పేర్కొన్నారు.

గోదావరిఖనిలో సోహైల్ హంగామా



మాట్లాడుతున్న హీరో సోహైల్

గోదావరిఖనిటౌన్: నగరంలోని ఓ పాఠశాలలో మంగళవారం బిగ్‌బాస్ విన్నర్, నటుడు సోహైల్ హంగామా చేశారు. బూట్‌కట్ బాలరాజు సినిమా ప్రమోషన్‌లో భాగంగా రైటర్ రాకేశ్‌తో కలిసి స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సినిమా ఫిబ్రవరి 2న రిలీజ్ అవుతుందని, అందరూ చూసి తనను ఆశీర్వదించాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ మంజుల, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరిస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మంగళవారం అడ్డగుంటపల్లి ఏరియాలో ఆయన పర్యటించారు. ప్రతి ఏరియాలో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఈసంపల్లి సతీశ్‌ను పరామర్శించారు. అనంతరం అడ్డగుంటపల్లి నుంచి బృందావన్ గార్డెన్ వరకు పలు గల్లీల్లో తిరిగి సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పనిచేస్తానన్నారు.

రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ నుంచి సబ్బితం వరకు రహదారి పనులను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని వైకుంఠధామం బతుకమ్మ ఘాట్, స్వయం సహకార సంఘం మహిళా బిల్డింగ్, మినీ కమ్యూనిటీ హాల్, సోలార్ వీధిదీపాలను ఎమ్మెల్యే, సర్పంచ్ చిట్టబోయిన స్వరూపరాజ్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఎంపీటీసీ పాలడుగుల సతీశ్, ఉపసర్పంచ్ మేకల రాజ్‌కుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించాలి



జీఎంను కలిసిన వెంకటరమణ

రామగిరి: సింగరేణి సంస్థలో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఆర్జీ–3 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సీ.హెచ్.వెంకటరమణ జీఎంలను కోరారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎస్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అధికారుల సమస్యల పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ఏరియా ఉపాధ్యక్షుడు టి.నాగేశ్వర్‌రావు, కె.శ్రీకాంత్, కార్యదర్శి జి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పి.రమేశ్, కోశాధికారి జి.శ్రావణ్, సంయుక్త కార్యదర్శి పి.మహేందర్ ఉన్నారు.

రీజియన్ సేఫ్టీ జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎంగా పనిచేస్తూ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న సాంబయ్యను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆర్జీ–2 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో సాంబయ్యను జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్‌వోటూ జీఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఏరియా రక్షణ అధికారి బి.రవీందర్, సివిల్ డీజీఎం ధనుంజయ, ఫైనాన్స్ డీజీఎం వెంకటరామచంద్ర, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆర్జీ–1 జీఎంను కలిసిన అధికారుల సంఘం నాయకులు



జీఎంకు మొక్క అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి అధికారుల సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు మంగళవారం ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ అధికారుల సమస్య పరిష్కారంలో ముందుండాలని కోరారు. ఎన్నికల ముఖ్య అధికారిగా విధులు నిర్వహించిన కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురవయ్యను సన్మానించారు. వైస్ ప్రెసిడెంట్ పానుగోటి శ్రీనివాస్, కిరణ్‌రాజ్‌కుమార్, బి.మల్లేశ్, దుబాసి విష్ణుమూర్తి, శ్రీనివాస్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఉద్యోగాలివ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల వారసులకు జాబ్ ఇవ్వాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కె.స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2ఏ ఇంక్లయిన్ గని ప్రమాదంలో మైనింగ్ సర్దార్ మందాడి సమ్మిరెడ్డి మృతి చెందడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సింగరేణిలో రిటైర్డ్ కార్మికులకు క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నెలల తరబడి జీఎం ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ గ్రాట్యుటీ చెల్లించకుండా ఆర్జీ–1 యాజమాన్యం వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. నాయకులు ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, కన్నం లక్ష్మీనారాయణ, బండారి శ్రీనివాస్, నరేశ్, కనకరాజు, భాస్కర్, విక్రం, ఆఫీస్ కార్యదర్శి రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.


సమ్మె విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: ఈనెల ఫిబ్రవరి 16న నిర్వహించనున్న ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు కార్మిక సంఘాలన్నీ ఫెడరేషన్లు ప్రతిపాదించిన దేశవ్యాప్త సమ్మెను బొగ్గు రంగంలో కూడా విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్జీ–2 ఏరియా సీఐటీయూ యైటింక్లయిన్‌కాలనీ కార్యాలయంలో నిర్వహించిన జేఏసీ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. జేఏసీ నాయకులు బుర్ర తిరుపతి, అశోక్, రాజేందర్, రత్నకుమార్, లక్ష్మీనారాయణ, రామన్న, బుచ్చమ్మ, పద్మ, రాజనర్సు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ ఆశయాలు కొనసాగిద్దాం



గోదావరిఖని: పూలమాల వేస్తున్న నాయకులు



పెద్దపల్లిరూరల్: నివాళి అర్పిస్తున్న నాయకులు

గోదావరిఖని/పెద్దపల్లిరూరల్/జూలపల్లి/సుల్తానాబాద్/కోల్‌సిటీ/ఫెర్టిలైజర్‌సిటీ/ధర్మారం/కమాన్‌పూర్: బాపూజీ మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా మంగళవారం గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా : 9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : సర్వేశ్ - 6281694028
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899